క్లుప్తంగా

వైద్య బిల్లులు వెంటనే చెల్లించాలి

నిజామాబాద్‌నాగారం: పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్‌- రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాంమోహన్, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్‌చేశారు. ట్రెజరీ నుంచి నగదు చెల్లించేందుకు పంపిన వైద్య బిల్లులు కూడా ఈ-కుబేర్‌లో నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని వారు తెలిపారు.

సమ్మెను జయప్రదం చేయండి

నిజామాబాద్‌నాగారం: అంగన్‌వాడీ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ బాబు మంగళవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ.. గత 40 సంవత్స రాలకు పైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు ఏవీ అమలు కాకపోవటంతో అంగన్‌వాడీలు నష్టపోతున్నారన్నారు. దీంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని అమ్రాబాద్, ఎల్లమ్మకుంట, కాస్బాగ్‌తండా, నర్సింగ్‌పల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో లింగం నాయక్ మంగళవారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. కూలీల మస్టర్లు తనిఖీ చేశారు. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో సూచించారు.

ఆదర్శ రైతులకు సన్మానం

సిరికొండ: తాళ్లరామడుగులో రామాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాలకు చెందిన ఆదర్శ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ పురుషోత్తంగుప్తా, తహసీల్దార్ గఫార్ మియా, సీఐ సైదా, ఏవో వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో వేగం పెంచాలి

సిరికొండ: వ్యవసాయ పనులు ఏమీ లేనందున గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించడానికి ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని డీఆర్‌డీవో చందర్‌నాయక్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో డీఆర్‌డీవో మాట్లాడుతూ.. పనులకు కూలీలు ఎక్కువ మంది వచ్చేలా చూడాలన్నారు. ఎంపీడీవో లక్ష్మీ ప్రసాద్, ఏపీవో పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు సక్రమంగా నమోదు చేయాలి

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వ పథకాలకు సంబంధించి మీ-సేవలో దరఖాస్తులు సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందిని నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం రూరల్ తహసీల్ కార్యాలయంలో మీ-సేవ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఆధార్ అప్‌డేట్, ధరణి దరఖాస్తులు సరైన ఆప్షన్‌లో పెట్టాలని లేకుంటే దరఖాస్తులు వెనక్కి వస్తాయన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌పై సిబ్బందికి శిక్షణ

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్, ఆస్తిపన్నులపై ప్రత్యేకంగా నాందేడ్ డిప్యూటీ కమిషనర్, ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. బుధవారం కమిషనర్ చిత్రమిశ్రా ఆధ్వర్యంలో వీరికి శిక్షణ జరుగుతుంది.

కాంగ్రెస్ కార్పొరేటర్ ముందస్తు అరెస్ట్

ఖలీల్‌వాడి: బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్‌కు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా నగరంలో పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నగరంలోని 35వ డివిజన్ కార్పొరేటర్ గడుగు రోహిత్‌ను మూడవ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గడుగు రోహిత్‌ని ఇంటి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నిశిత కళాశాలలో మంగళవారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో వివిధ కళాశాలలకు చెందిన 700 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఇందులో 54 మంది విద్యార్థులు సెలక్ట్ అయ్యారు. సెవెన్ ఏ ఐ కంపెనీ రిక్రూట్మెంట్ చేపట్టింది.

పాఠశాలలో బోరుబావి తవ్వకం

సిరికొండ: హుస్సేన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బోరుబావి తవ్వకం పనులను ఎంపీటీసీ గోవర్ధన్ మంగళవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులతో విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం కోసం బోరు వేయించినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

జక్రాన్‌పల్లి: కొలిప్యాక్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ దీకొండ హరిత మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ గంగు బాలయ్య, దీకొండ శ్రీనివాస్, పశువైద్యాధికారి కృష్ణ పాల్గొన్నారు.

నత్తనడకన క్రీడా ప్రాంగణాల పనులు

- నిధులు, స్థలాల కొరతే కారణం..?
- 21 జీపీలకుగాను 10 గ్రామాల్లో పూర్తి కాని వైనం
- ప్రభుత్వ ఆదేశాలతో తలలు పట్టుకుంటున్న అధికారులు


సిర్పూర్‌లో పనులు పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామీణ ప్రాంత యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొన్ని చోట్ల స్థలాల కొరత ఏర్పడుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో సర్పంచులే పనులను చేపడుతున్నారు. మోపాల్ మండలంలో 21 గ్రామ పంచాయతీల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకూ 10 కూడా అందుబాటులోకి రాకపోవడం గమనర్హం. త్వరగా పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో మండలస్థాయి అధికారులు ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు. మండలంలో 21 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అరెకరం నుంచి ఎకరం వరకు భూమిని కేటాయిస్తున్నారు. ఇందుకోసం గ్రావెల్‌కు రూ.30 వేల వరకు, పరికరాలకు రూ.40వేల వరకు ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఉపాధి హామీ ద్వారా పనులు చేపడుతున్నారు. మొదట్లో పాత 13 జీపీల్లోనే క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని భావించారు. ఆ గ్రామ పంచాయతీల్లోనే స్థలాల కొరత ఉండటంతో అధికారులు తలలు పట్టుకుంటుండగా, తదనంతరం 21 గ్రామాల్లో స్థలాలు గుర్తించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో స్థలాల ఎంపిక తలకుమించిన భారంగా మారింది.

10 గ్రామాల్లోనూ పూర్తి కాలేదు..

తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు మండలంలో 10 గ్రామాల్లో కూడా పూర్తి కాలేదు. కొన్ని క్రీడా ప్రాంగణాల్లో కొంతవరకు పరికరాలు బిగించాల్సి ఉంది. మరో 9 గ్రామాల్లో స్థలం కొరత తీవ్రంగా ఉండటంతో.. ఖాళీ ప్రదేశాల్లోనే చేపట్టాలని భావిస్తున్నారు. పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోగా.. ప్రారంభమైన వాటిల్లో కూడా నత్తనడకన సాగుతున్నాయి. పనులు ముందుకు సాగకపోవడంపై యువత అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

నిత్యం పర్యవేక్షిస్తున్నాం

మండలంలో చేపడుతున్న తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. వేగంగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచిస్తున్నాం. కొన్ని గ్రామాల్లో స్థలాల కొరత ఉన్న మాట వాస్తవమే. ప్రత్యామ్నాయంగా ఖాళీ ప్రదేశాలను గుర్తిస్తున్నాం. వీలైనంత త్వరలోనే క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తెస్తాం.

– లింగం నాయక్, ఎంపీడీవో, మోపాల్

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ప్రదర్శించి వాటి ఆవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. –సాక్షి నెట్‌వర్క్


గుండారం ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ పరికరాల పనితీరును పరిశీలిస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులు


బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో ..


జక్రాన్‌పల్లిలో.. పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాస్


ఇందల్వాయి కేజీబీవీలో..

ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు


డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న లోక భూపతిరెడ్డి


అర్గుల్‌లో మాట్లాడుతున్న కులాచారి దినేష్

డిచ్‌పల్లి: ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని బీజేపీ రాష్ట్ర నాయకులు లోక భూపతిరెడ్డి విమర్శించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన 'ప్రజా గోస- బీజేపీ భరోసా' శక్తి కేంద్ర కార్నర్ ముగింపు సమావేశానికి లోక భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రూ.4 లక్షల కోట్లు అప్పు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రాబోవు ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ అభ్యర్థులను రాబోయే ఎన్నికల్లో మీ విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:దినేశ్

జక్రాన్‌పల్లి: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని బీజేపీ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో, అర్గుల్, నారాయణ్‌పేట్, లక్ష్మాపూర్, మునిపల్లి, నల్లగుట్ట తండాలలో ప్రజా గోస – బీజేపీ భరోసాలో భాగంగా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ నిర్వహించారు. దినేష్ కులాచారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీయేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తామని చెప్పి కనీసం 12 గంటలు కూడా సరఫరా చేయడం లేదన్నారు.

సమాచారం..

నేడు రథోత్సవం

నిజామాబాద్ సిటీ: వేంకటేశ్వర స్వామి 3వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. తిరుపతి నుంచి విచ్చేసిన వేదాంతం నారాయణ భట్టాచార్యులు బృందం, ఆలయ అర్చకులతో 3వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం ఆలయంలో స్వామివారిని రథంలో ఊరేగించనున్నారు.

దివ్యాంగులు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

జక్రాన్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లోని దివ్యాంగులు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా 21 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగులు అర్హులని తెలిపారు. దివ్యాంగులు స్వయం ఉపాధి నిమిత్తం చిన్నపాటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు సమ్మతితో రుణాలు మంజూరు చేయడానికి https:// tsobmms. cgg. gov. in వెబ్‌సైట్‌లో మార్చి 6తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వివరాల కోసం మండల పరిషత్ కార్యాలయం, జిల్లా సంక్షేమ శాఖ, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మోపాల్: కస్‌బాగ్ తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ ప్రకాష్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనులకే అధికారాలను అప్పజెప్పిందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, పోడు భూముల సమస్యను పరిష్కరించడం అందులో భాగమేనన్నారు. నాయకులు సాయిరెడ్డి, సంగ్యానాయక్, సతీష్‌రెడ్డి, రాధాకిషన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ 'దళిత బంధు' ఇవ్వాలి

ఖలీల్‌వాడి: దళిత బంధు పథకం అర్హులైన వారందరికి ఇవ్వాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో డీహెచ్‌పీఎస్ ముఖ్యుల సమావేశం జరిగింది. రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకులలో లోన్లు ఇవ్వడం లేదని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను, సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆరోపించారు.

ఇంటింటికీ నల్లా.. అయినా నీటికి ఇబ్బందే

- ధర్పల్లి సర్వసభ్య సమావేశంలో డీబీ తండా ఎంపీటీసీ ఆవేదన


మాట్లాడుతున్న ఎంపీపీ నల్ల సారిక రెడ్డి

ధర్పల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ సారికా హనుమంతు రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. మండలంలోని ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో సర్వే నంబరు వారీగా పంట క్రాప్ బుకింగ్ పూర్తి చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. డీబీతండాలో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నల్లాలు బిగించినా నీళ్లు రావడం లేదని ఎంపీటీసీ స్వామి అధికారులను ప్రశ్నించారు. వెంటనే స్పందించిన మిషన్ భగీరథ మండల అధికారి దామోదర్ మాట్లాడుతూ.. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని మిషన్ భగీరథ నీటిని రోజుకు రెండుసార్లు సరఫరా చేసే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో విద్యుత్, విద్య, వ్యవసాయ నీటి పథకాలపై చర్చించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవాలని ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, ఎంపీడీవో నటరాజ్, తహసీల్దార్ గంగాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

చేసిన పనులకు డబ్బులు ఇప్పించండి


మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మణ్


సమావేశంలో ప్రశ్నిస్తున్న సర్పంచ్ సాయిరెడ్డి

- జక్రాన్‌పల్లి సర్వసభ్య సమావేశంలో సభ్యుల వేడుకోలు

జక్రాన్‌పల్లి: గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులకు డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం జక్రాన్‌పల్లి మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కుంచాల విమల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, చాందిమియాబాగ్ సర్పంచ్ కిషన్‌నాయక్‌లు మాట్లాడుతూ.. అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపడితే సకాలంలో డబ్బులు రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని అన్నారు. వెంటనే డబ్బులు ఇప్పించి సర్పంచ్‌లకు న్యాయం చేయాలని వారు కోరారు. గ్రామ పంచాయతీల నిర్వహణ భారం ఎక్కువవుతోందని అన్నారు. దీనికి ఎంపీడీవో లక్ష్మణ్ సమాధానమిస్తూ విడతవారిగా నిధులు మంజూరవుతాయని తెలిపారు. గతంలో కంటే గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ఎంపీడీవో తెలిపారు. గతంలో అర్హులైనవారికి పింఛను కార్డులు అందించి పింఛన్లు ఇవ్వకపోవడం ఏంటనీ జక్రాన్‌పల్లి ఎంపీటీసీ గడ్డం గంగారెడ్డి ప్రశ్నించారు. దీనికి ఎంపీడీవో సమాధానమిస్తూ.. మండలంలో పింఛను కోసం అర్హులైన 45 మందిని గుర్తించామని తెలిపారు. ఇందులో 41 మందికి క్లియరెన్స్ వచ్చిందని తెలిపారు. పడకల్, కేశ్‌పల్లి పెద్ద చెరువులో నుంచి రైతులకు వ్యవసాయ పొలాలకు మట్టి తరలింపు కోసం అనుమతి ఇవ్వాలని సర్పంచ్ మైదం మహేశ్వర్ కోరారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ మల్లేష్, ఎంపీడీవో లక్ష్మణ్, సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సూపర్‌బ్రెయిన్ యోగాతో జ్ఞాపకశక్తి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా ఆచరించడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని, తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని విశ్రాంత జిల్లా ఇంటర్ వృత్తి విద్యాధికారి అందె జీవన్‌రావు అన్నారు. మంగళవారం అస్సాం రాష్ట్రంలోని బోడోలాండ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బోడోలాండ్ ఇంటర్నేషనల్ నాలెడ్జి ఫెస్టివల్' అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని పరిశోధన పత్రం సమర్పించారు. యోగా గురించి వివరించారు.

సైఫ్ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్‌అర్బన్: మెడికో విద్యార్థిని ప్రీతి నాయక్ మృతికి కారణమైన సీనియర్ సైఫ్ దిష్టిబొమ్మతో నగరంలో శవయాత్ర నిర్వహించి ఎన్టీఆర్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ..మెడికో సైఫ్‌ను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. నిరసనలో జిల్లా కన్వీనర్ మోసిన్, వినోద్ , గోపాల్, ఆదర్ష్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులు..

నిజామాబాద్‌అర్బన్: ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను చట్టప్రకారం శిక్షించాలని, మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలో కోటగల్లీ బాలికల హాస్టల్‌లో కొవ్వొత్తులతో ఆమెకు నివాళులర్పించారు.

కులవృత్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిది

- అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా


దర్జీలను సన్మానిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. మంగళవారం టైలర్స్ డే సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దర్జీల సన్మాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేరు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ఇది వరకే నిధులు కేటాయించామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తానన్నారు. ఎవరికి కష్టమొచ్చినా అండగా ఉంటానన్నారు. మేరు కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

కులవృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్‌నాగారం: మేరు కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని మంగళవారం జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు టైలర్స్ డే సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించి అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా క్యాంపు ఆఫీస్‌కు వెళ్లి వినతి పత్రం సమర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సోమ హన్మంత రావు మాట్లాడుతూ.. మేరు ఫెడరేషన్ ఇస్తేనే కులస్తుల బతుకులు బాగుపడతాయని అన్నారు.

కపిల మహిళ సొసైటీలో..

నిజామాబాద్‌నాగారం: సుభాష్‌నగర్‌లోని కపిల మహిళ సొసైటీలో టైలర్స్ డే బుధవారం అధ్యక్షులు గోపిక ఆధ్వర్యంలో నిర్వహించారు.

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దర్జీ వృత్తిలో కొనసాగుతున్న సీనియర్లను సన్మానించారు. సంఘం మండలాధ్యక్షుడు ప్రసాద్ గంగాధర్, రవీందర్ పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సర్పంచి క్యాతం రవి, ఉపసర్పంచి ద్యాప రవికుమార్, దర్జీ సంఘం ప్రతినిధులు మోహన్, వివిధ గ్రామాల దర్జీలు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధుల దినోత్సవం

నిజామాబాద్ సిటీ: రోటరీ క్లబ్(నిజామాబాద్) ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ అరుదైన వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షులు సతీష్ షాహ్ తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతూ.. కొన్ని రకాల జన్యుపరమైన చర్యల వల్ల, క్రోమోజోముల ఎదుగుదల లేకపోవడం, కొన్ని రకాల సిండ్రోమ్‌ల వల్ల అరుదైన వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. సరైన సమయంలో వైద్యం తీసుకున్నట్లయితే ఈ అరుదైన వ్యాధులు నుంచి త్వరితగతిన నయమవుతాయని తెలిపారు.

టీవీఎస్ వాహనాల విడుదల



నిజామాబాద్ సిటీ: టీవీఎస్ కంపెనీ నుంచి ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్స్ విభాగంలో మూడు వేరియంట్లు విడుదలయ్యాయి. మంగళవారం డీటీసీ వెంకటరమణ, ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్ సతీష్‌లు నగరంలోని లక్ష్మీ టీవీఎస్ షోరూంలో కొత్త వాహనాలు ఐక్యూబ్, ఐక్యూబ్(ఎస్), ఐక్యూబ్(ఎస్‌టీ)లను ఆవిష్కరించారు.

అవినీతిలో అర్బన్ ఎమ్మెల్యే నంబర్ వన్

- బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ


మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్త అవినీతిలో రాష్ట్రంలో నంబర్‌వన్‌గా నిలుస్తారని, నగరం కబ్జాలకు, నకిలీ పట్టాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. మంగళవారం నగరంలోని ఆర్ఆర్‌చౌరస్తాలో ప్రజా గోస-బీజేపీ భరోసా ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినప్పుడే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలకు ఫలాలు అందుతాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంటే...రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అవినీతి, కబ్జాలు లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు. నిజామాబాద్ అర్బన్‌లో నకిలీ పట్టాల కుంభకోణంలో ఎవరు సూత్రధారులో పేర్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ముగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

ధర్పల్లి(ఇందల్వాయి): గ్రామీణ ఉపాధి హామీ నిధులు సుమారు రూ.2 కోట్లతో మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎంపీపీ రమేశ్ నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా నల్లవెల్లిలో రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ విజయలక్ష్మి, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, వైస్ ఎంపీపీ అంజయ్యతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు శరత్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,700	వెండి (కిలో)	67,750
22 క్యారెట్స్	52,262		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	25	క్యాప్సికం	12	25
బెండకాయ	50	70	గాజరుగడ్డ	10	20
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	8	15
వంకాయ	6	15	గోబిపువ్వు	15	30
పాలకూర	12	25	బీట్‌రూట్	15	30
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- సార్- 1.45,7.45
వినరో భాగ్యము విష్ణుకథ -4.45
స్క్రీన్-2- వినరో భాగ్యము విష్ణుకథ-1.45, 7.55,10.30
స్క్రీన్-3- కొనసీమ -1.55,7.55
యాంటి-మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) -10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- సెల్ఫీ-(హిందీ)-10.40,4.40,10.40
యాంటి-మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) -1.50, 7.50,10.30
స్క్రీన్-2 - సెల్ఫీ -(హిందీ)-12.00
సార్ - 3.15, 10.00
పఠాన్-(హిందీ)-6.30
స్క్రీన్-3- సెల్ఫీ-(హిందీ)-1.10,7.20
కొనసీమ-4.20,10.30
స్క్రీన్-4- వినరో భాగ్యము విష్ణు కథ -12.40, 4.00, 7.00
పఠాన్ -హిందీ-10.20

దేవి	సార్
నటరాజ్	యాంట్-మేన్ అండ్ ది వాస్ప్
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	మిస్టర్ కింగ్స్
విజయ్	వినరో భాగ్యము విష్ణు కథ